అయ్యప్పస్వామికి ఎమ్మెల్యే పూజలు

స్వాములకు భోజనాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, నవంబర్ 16: ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణం శరణం అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అన్నప్రసాదాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్‌రావు, అయప్ప భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

సీఎంఆర్ అధ్యాపకుడికి డాక్టరేట్

అబ్దుల్ సుభాని షేక్

మేడ్చల్, నవంబరు 16 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్ అధ్యాపకుడు అబ్దుల్ సుభాని షేక్‌కు డాక్టరేట్ లభించింది. సిల్చార్ నిట్ ఈసీఈ అధ్యాపకుడు డాక్టర్ రామ్ కుమార్ పర్యవేక్షణలో 'డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ రోబస్ట్ ఇమేజ్ హాషింగ్ స్కీం ఫర్ ఇమేజ్ అథెంటికేషన్' అనే అంశంపై సుభాని పరిశోధన చేశారు. పరిశోధన పత్రాలను ఆమోదించిన సిల్చార్ యూనివర్సిటీ పీహెచ్‌డీని ప్రదానం చేసింది. సుభాని షేక్‌ను సీఎంఆర్ విద్యా సంస్థ కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి, సీఈవో అభినవ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వీఏ నారాయణ, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

కాప్రా ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లో ఎన్యూమరేటర్లు సమగ్ర సర్వే పత్రాలను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ సరోజ



శామీర్‌పేటలో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి.

సర్వేలో తప్పులు నమోదు చేయొద్దు

శామీర్‌పేట, నవంబర్ 16: సమగ్ర ఇంటింటి సర్వేను తప్పులు లేకుండా నమోదు చేయాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేటలో జరుగుతున్న ఇంటింటి సమగ్ర సర్వేను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేను పారదర్శకంగా నిర్వహించారు. ఇచ్చిన ప్రొఫార్మాలో సేకరించిన కుటుంబ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. పూర్తి సమాచారం సేకరించి ప్రొఫార్మాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీవో వినూత్న, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను వేగవంతం చేయండి

కాప్రా: సర్కిల్ పరిధి ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లో జరుగుతున్న సమగ్ర సర్వేను జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్, నోడల్ అధికారి ఎస్.సరోజ శనివారం పరిశీలించారు. ఇంటింటికీ తిరిగి ఎన్యూమరేటర్లు కుటుంబ సభ్యులనుంచి సేకరిస్తున్న వివరాలను ఫార్మాట్‌లో పొందు పరుస్తున్న తీరును ఆమె పరిశీలించి, వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సక్రమంగా ఫార్మాట్‌లో పొందు పర్చడంతో పాటు సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఆనంద్, పీఓ నాగార్జున్, కాప్రా, ఏఎస్‌రావునగర్ వార్డు అధికారులు అశోక్, విజయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వొకేషనల్ కోర్సులకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 16: దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్‌లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్ (నర్స్ కోర్స్), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత 10వ తరగతి అని, ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

సామూహిక వ్రతాలు

లక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

శామీర్‌పేట, నవంబర్ 16: కార్తీక మాసం సందర్భంగా ఉద్దెమర్రి విష్ణు శివాలయంలో శనివారం సత్యనారాయణ స్వామి వ్రతాలు సామూహికంగా నిర్వహించారు. మాదాపూర్‌కు చెందిన గడ్డమిది భాగ్యలక్ష్మీశంకరయ్య గౌడ్, తుర్కపల్లికి చెందిన బూయ్య విజయ

వరద నీరు వెళ్లేలా డ్రైన్ ఏర్పాటు చేయాలి

● మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ఎస్ఈ రత్నాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 16: వరద నీరు ప్రవహించడానికి వీలుగా డ్రైన్‌ను ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కోరారు. శనివారం స్వర్ణాంధ్ర ఫేస్ 2, రామా ఫ్రెండ్స్ అసోసియేషన్, గోల్డ్ ప్రైడ్ హోమ్స్, నందనవనంకాలనీ, విల్లా గార్డెన్స్‌కు వరద, మురుగు నీరు వెళ్లేలా డ్రైన్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఈ రత్నాకర్‌కు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలకు ఔట్లేట్ లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, సరిపోయేంత డ్రైనేజీ సౌకర్యాలు లేకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు భవన నిర్మాణాలకు అనుమతులు ఇస్తుండటంతో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.

మౌలిక వసతులు కల్పిస్తాం :ఎమ్మెల్యే

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో యాప్రాల్ పటేల్ ఎన్‌క్లేవ్‌లో సీసీ రోడ్డు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యేకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి కనెక్షన్‌ల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బాక్స్ డ్రైన్‌లు ఏర్పాటు చేస్తున్నామని, రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నామని అన్నారు. వరదరాజన్, హెచ్‌వీ రావు, కేశవరెడ్డి, శ్యామ్, యోహాన్ పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

బషీర్ ఉన్నీసా బేగం, భర్త: కీ॥శే॥ మహమ్మద్ అబ్దుల్ అలీం, వయస్సు: సుమారు 68 సం॥, వృత్తి: గృహిణి, ప్లాట్ నెం. 29, రోడ్ నెం. 11/A, మైత్రీనగర్ కాలనీ, లక్ష్మీనారాయణ్ భవనం ఎదురుగా, బహదూర్‌గూడ, ఎల్.బి.నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500 074 వాసినైన నేను సబ్-రిజిస్ట్రార్, ఉప్పల్ జారీ చేసిన నా ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం: 7254/1987ను ఇల్లు మారుతుండగా పోగొట్టుకున్నాను. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో సంప్రదించగలరు:
9553996016

సామాజిక సేవతో సమాజంపై అవగాహన

నూతన్‌కల్‌కు బయల్దేరిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

మేడ్చల్, నవంబరు 16 : సామాజిక సేవా కార్యక్రమాలతో సమాజంపై అవగాహన కల్పుతుందని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మండలంలోని నూతన్‌కల్ గ్రామంలో ఆరు రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కళాశాల నుంచి బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత, మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఎయిడ్స్, క్యాన్సర్, జల సంరక్షణ, భూసారం పెంపుదల తదితర విషయాలపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దువ్వూరి రాజారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం.. మహాదానం

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్

జవహర్‌నగర్, నవంబర్ 16: అన్నదానం మహాదానమని డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని అయ్యప్ప ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేణు, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌కుమార్, స్వాములు శ్రీమన్నారాయణ, భిక్షపతి, చెన్నారెడ్డి, నరేష్, నర్సింగ్‌రావు, కృష్ణ పాల్గొన్నారు.

మహారాష్ట్ర నేచురల్ గ్యాస్ లిమిటెడ్
(GAIL & BPCL యొక్క జాయింట్ వెంచర్)

మేడ్చల్ జిల్లాలోని PIL, పూడూర్ నుండి శామీర్‌పేట్ చౌక్ రహదారికి సమీపంలో పిగ్‌లాంచర్ & అనుబంధ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి NA ల్యాండ్ కోసం ఆఫర్‌లను ఆహ్వానిస్తున్నట్లు నోటీసు

మహారాష్ట్ర నేచురల్ గ్యాస్ లిమిటెడ్ (MNGL) సుమారుగా 2400 Sq .Mtr (సుమారు 40 MX 60M) వ్యవసాయేతర (NA) భూమిని పూర్తిగా కొనుగోలు/ దీర్ఘకాలిక లీజు ప్రాతిపదికన (కనీసం 29 సంవత్సరాలు 11 నెలలు) పిగ్ లాంచర్ & అనుబంధ సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి కనీసం ముఖభాగం & లోతు, స్థానాలు, భూమిరకం, ఆఫర్ గడువు తేదీ, ఆఫర్‌ల సమర్పణ చిరునామా మొదలైన వాటితో సహా పూర్తి వివరాల కోసం, ఆసక్తిగల దరఖాస్తుదారులు దయచేసి మా వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చును. www.mngl.in లేదా కామారెడ్డిలోని MNGL కార్యాలయాన్ని సందర్శించవచ్చును.

బిడ్డర్ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 21 రోజులలోపు దిగువ పేర్కొన్న చిరునామాలో సీలు చేసిన కవరులో అవసరమైన అన్ని పత్రాలతో పాటు పూర్తి ప్రతిపాదనను సమర్పించాలి.

మహారాష్ట్ర నేచురల్ గ్యాస్ లిమిటెడ్ (MNGL),1వ అంతస్తు, ఇంటి నం. 5- 8-999/78, శ్రీనివాస్‌నగర్ కాలనీ, అశోక్‌నగర్, ఎస్‌బిఐ బ్యాంక్ పక్కన, కామారెడ్డి, తెలంగాణ-503111. స్పష్టీకరణ/కొరిజెండమ్/అనుబంధం, ఏదైనా ఉంటే, పై వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడుతుంది.బ్రోకర్లు/ప్రాపర్టీ డీలర్లు దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు. మరింత సమాచారం కోసం దయచేసి సంప్రదించండి.
మణికంఠ దాచేపల్లి-8639757490, సాగర్ డొంగరే- 8087441267

అభివృద్ధికి నిధులు కేటాయిస్తా.. : ఎంపీ

కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్, పక్కన వైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 16: నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఈటల విచ్చేశారు. 20 వార్డుల్లో రూ. 7 కోట్ల 8 లక్షలతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి, మేనేజర్ చంద్ర శేఖర్, డీఈ రఘు, కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, మున్సిపల్, విద్యుత్, వాటర్ వర్క్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం..

నాగారం 3వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ వైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 16: అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని నాగారం మున్సిపాలిటీ వైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు సుచిత్ర కాలనీలో రూ. 15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్, కౌన్సిలర్ కళావతి, కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఉప్పల్, నవంబర్ 16: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఏఈ బి.కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని ఉప్పల్ పారిశ్రామిక ప్రాంతంలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో..

మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని కండ్లకోయ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి గోద్రెజ్ ఫీడర్‌లో నేడు కరంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ గుండ్లపోచంపల్లి ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు. చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గోద్రెజ్ పారిశ్రామిక ప్రాంతంలో కరంట్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు.

పట్టపగలే వెలుగుతున్న స్ట్రీట్ లైట్లు



మల్కాజిగిరి, నవంబర్ 16: పట్టపగలు స్ట్రీట్ లైట్లు వెలుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. శనివారం మల్కాజిగిరి సర్కిల్ న్యూ విద్యానగర్‌లో గత కొన్ని వారాలుగా స్ట్రీట్ లైట్లు రాత్రి,పగలు తేడా లేకుండా వెలుగుతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందనలేదు. ఇప్పటికైనా అధికారులు లైట్లు రాత్రి వెలిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే..

● మేడ్చల్ కోర్టు 2వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జీవన్‌కుమార్

కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు జీవన్‌కుమార్, దిలీప్‌కుమార్

మేడ్చల్, నవంబరు 16:తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే అని మేడ్చల్ కోర్టు 2వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి, న్యాయ సేవా కమిటీ చైర్మన్ జీవన్ కుమార్ అన్నారు. వయో వృద్ధుల హక్కుల పరిరక్షణ అంశంపై శనివారం మేడ్చల్ మున్సిపాలిటీ అత్వెల్లిలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఏసీఎఫ్ఏఐ లా స్కూల్ లీగల్ ఎయిడ్ సొసైటీ, ఐఎఫ్‌హెచ్ఈ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. వయో వృద్ధులను నిర్లక్ష్యం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. నిర్లక్ష్యం చేసే సంతానం చర్యలు తీసుకునేందుకు అవసరమైన చట్టాలు ఎన్నో ఉన్నాయన్నారు. మేడ్చల్ కోర్టు 9వ మెట్రోపాలిటన్ జడ్జి దిలీప్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర సహాయ పథకాలను వివరించారు. అనంతరం భారత రాజ్యాంగం, జాతీయ వృద్ధుల విధానం తెలియజేసేలా వయో వృద్ధుల హక్కులు, బాధ్యతలను తెలిపే పోస్టర్‌ను లా కళాశాల విద్యార్థులు ప్రదర్శించి, వివరించారు. లీగల్ ఎయిడ్ సభ్యులు ప్రదర్శించిన నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

మల్లాపూర్, నవంబర్ 16: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని కాలనీలలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ ప్రభుదాస్ పేర్కొన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని మంగపురం కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ లింగారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన ప్రిన్సిపాల్స్

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 16: ఓయూ పరిధిలోని వివిధ కళాశాలలకు ప్రిన్సిపాల్స్, కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ పదవుల్లో కొత్త వారిని నియమించగా శనివారం వారు బాధ్యతలు స్వీకరించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ కాసిం, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ ప్రభాకర్, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొ. శేఖర్, లా కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రాంప్రసాద్ బాధ్యతలు చేపట్టారు.

డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించండి

జలమండలి జీఎంకు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్

ఉప్పల్, నవంబర్ 16: డివిజన్‌లోని డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ శనివారం జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. భూగర్భ డ్రైనేజీ పనులు చేయకపోవడంతో సీసీ రోడ్డు పనులు నిలిచిపోయాయని చెప్పారు. కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో ఆర్టీసీ కార్గో సెంటర్ ప్రారంభం

ఘట్‌కేసర్‌లో ఆర్టీసీ కార్గో సెంటర్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ వైర్ పర్సన్ పావనీజంగయ్య యాదవ్,.డిపో మేనేజర్ కవిత

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 16: కార్గో సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు ఆర్టీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ యంనంపేట్ చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ పార్శిల్, కొరియర్, కార్గో(పీసీసీ) సెంటర్‌ను శనివారం ఘట్‌కేసర్ మున్సిపల్ వైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్, కౌన్సిలర్ అంజనేయులుగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్యయాదవ్, పల్లె విజయ్‌గౌడ్, కిశోర్‌గౌడ్, పీసీసీ నిర్వాహకులు అంజనేయులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి

నేతాజీనగర్‌లో ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

చర్లపల్లి, నవంబర్ 16: డివిజన్ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని నేతాజీనగర్‌లో శనివారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పర్యటించి కాలనీవాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేతాజీనగర్ కాలనీలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరక్టర్ బాల్‌రెడ్డి, నాయకులు ప్రభుగౌడ్, గోపాల్‌యాదవ్, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు మహేశ్ ఐలేందర్, గణేశ్‌గౌడ్, అశోక్, శ్రీనివాస్‌రాజు, సువర్ణ, పద్మావతి, అలేఖ్య, సత్తెమ్మ, సంధ్య, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, పాండు, వెంకట్‌గౌడ్, శ్రీనివాస్, మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నాయకుల అరెస్టు

ఉప్పల్, నవంబర్ 16: చలో బాసర ట్రిపుల్ ఐటీ యూనివర్సిటీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ఏబీవీపీ నాయకులను ఉప్పల్ పోలీసులు శనివారం ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఏబీవీపీ నేతలు ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అఖిల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్, రాష్ట్ర టెక్నికల్ సెల్ కోకన్వీనర్ సచిన్, మనీష్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త టెక్నాలజీలపై అవగాహన పెంచుకోవాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న హెచ్‌వోడీ శివస్కంధ

మేడ్చల్, నవంబర్ 16: మార్కెట్‌లో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని డిజిటల్ వ్యూహకర్త డాక్టర్ రమాసావిత్రి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్‌టెట్‌లో శనివారం కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా(సీఎస్ఐ) ఆధ్వర్యంలో ట్రెండ్స్ నీడ్ న్యూ స్కిల్స్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృత్రిమ మేధా, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ట్రాన్స్‌మేషన్ తదితర సాంకేతిక పరిజ్ఞానాలు మార్కెట్‌లో వచ్చాయన్నారు. వాటితో ఎన్నో పనులను సులభతరం చేసుకోవచ్చన్నారు. ఆయా టెక్నాలజీలపై పట్టు సాధించాలని తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని సూచించారు. కార్యక్రమంలో నిపుణులు డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ శివస్కంధ, డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ స్మృతి, డాక్టర్ కిరుపాకరన్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

శ్రీసాయినగర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ మేయర్ వెంకట్‌రెడ్డి

శామీర్‌పేట, నవంబర్ 16: ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్తేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ముత్తు గీతాంజలి అన్నారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి విష్ణు శివాలయంలో శనివారం శ్రీముఖ్తేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉద్దెమర్రి, ఉషార్‌పల్లి, తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి కంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్, కార్తీక్‌గౌడ్, శరత్‌గౌడ్, నరేశ్‌గౌడ్, హరీశ్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

పీర్జాదిగూడ : పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్